





సంచలన సాయంకాల పత్రిక

# సత్యం

https://www.satyamdaily.net/

శుక్రవారం 11-10-2024

సంపుటి: 20 సంచిక: 170
పేజీలు: 4 వెల: రూ.1






• ఎడిటోరియల్

# ఓడించిన గెలుపు..!

'నేను గెలిచానని అనుకున్నా కానీ అది గెలుపు కాదు ఓటమి'. ఒక్క గెలుపుతో సర్వం పోగొట్టుకుంటే ఎవరికైనా ఇదే అనిపిస్తుంది. ఈ మాటలు తత్వవేత్తలు చెప్పాల్సిన పని లేదు. తత్వం బోధపడిన ప్రతీ వారికి అర్థమవుతుంది. గెలిచానని విర్రవీగి మొత్తం పోగొట్టుకున్న వారికి తర్వాత తెలుస్తుంది.. అంటే తత్వం బోధపడిన తర్వాత తెలుస్తుంది. ఇప్పుడీ తత్వం బోధపడే పరిస్థితికి ఏపీ సీఎం జగన్ రెడ్డి వచ్చారు. ఆయన 2019 ఎన్నికల్లో గెలిచారని అనుకున్నారు. కానీ ఐదేళ్ల తర్వాత చూస్తే.. అది గెలుపు కాదు.. ఘోరమైన ఓటమి అని అర్థమవుతుంది. ఇప్పుడు ఆయనకు కుటుంబం దూరమైంది. నమ్మకస్తులు లేరు. నమ్మేవాళ్లు లేరు. రేపు అధికారం ఉడదు. ఊరంతా శత్రువులు. పవర్ పోగానే పక్కన ఉండటానికి కూడా సొంత వాళ్లు భయపడే పరిస్థితి. ప్రతీ క్షణం భయం భయంగా బతకాల్సిన పరిస్థితి. పలకరించడానికి కూడా ఆత్మీయులు సంకోచించే దౌర్భాగ్యం. ఇదంతా 2019లో జగన్ రెడ్డి అనుకుంటున్న గెలుపు వల్ల వచ్చిన ఓటమి. ఏకపక్ష విజయం సాధించిన తాను.. దేవుడ్నని.. ప్రజలంతా అలాగే అనుకుంటున్నారన్న ఫీలింగ్‌కు వచ్చారు. అదే ఆయన పతనానికి మొదటి మెట్టుగా మారింది. ఫలితంగా ఒంటరిగా మారారు. ఈ గెలుపుతో జగన్ రెడ్డికి వచ్చిన మొదటి ఓటమి.. కుటుంబానికి దూరం కావడం. యొదుగూరి సందింటి కుటుంబం గత చరిత్ర ఎలా ఉన్నా.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కుటుంబం మొత్తాన్ని ఏకతాటిపైన ఉంచారు. వారిలో పొరపొచ్చాలు అన్న మాటలు బయటకు రాలేదు. కుటుంబాన్ని ఐక్యంగా ఉంచకపోతే ఇక రాజకీయంగా అందర్నీ ఎలా కలుపుకునిపోగలరన్న ప్రశ్న సహజంగానే వస్తుంది. ఎంతో పేరుప్రతిష్టలు సంపాదించుకున్న వాడికైనా, అధికారం శాశ్వతంగా ఉన్నవాడికైనా కుటుంబం ముఖ్యం. ఎందుకంటే డబ్బు, అధికారం ఏదీ శాశ్వతం కాదు. జగన్‌రెడ్డి గెలవకముందే సీఎంగా వ్యవహరించారు. ఎన్నికల కోడ్‌ను అడ్డం పెట్టుకుని తాను నియమించుకున్న సీఎస్‌తో రెండు నెలల ముందు నుంచే పాలన చేశారు. కానీ ఇప్పుడా సీఎస్ ఏమంటున్నారు? ఆయన ఒక్కరు కాదు.. జగన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలోకి రావడానికి తన నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి మరీ సహకరించిన ఎంతోమంది ప్రముఖులు ఇప్పుడు జగన్ రెడ్డిని ముఖానే అసహ్యించుకుంటున్నారు. తన కోసం పదేళ్లు కష్టపడిన పార్టీ కార్యకర్తలు ఇప్పుడు సమయం వేస్ట్ చేసుకున్నామని బాధపడుతున్నారు. ఊరూవాడా పెట్టిన వైఎస్ విగ్రహాల మట్టి కొట్టుకుపోతే కనీసం జయంతి, వర్ధంతులకైనా కాస్త శుభ్రం చేద్దామన్న అభిమానం కూడా అనుచరుల్లో అభిమానుల్లో లేకుండా చేశారు. పోనీ తాను అయినా ప్రశాంతంగా జీవిస్తున్నారా అంటే.. అదీ లేదు. తాను చేసిన నిర్వాకాలతో ముప్పు ఎటువైపు నుంచి వచ్చి పడుతుందోనని భయం భయంగా బతుకుతున్నారు. పోతున్న రోడ్లలో చెట్లు ఉండటానికి ఇష్టపడటం లేదు. రెండు, మూడు కిలోమీటర్ల దూరానికీ హెలికాప్టర్ వాడాల్సి వస్తోంది. భద్రత కోసం ఎస్ఎస్‌జీ అనే గ్రూపును పెట్టుకోవాల్సి వచ్చింది. ఇవన్నీ అధికారంలో ఉన్నప్పుడు ఉండే భయం. అధికారం పోతే చేసిన నిర్వాకాలకు అసలు బయటకు రాగలరా అనే పరిస్థితి. అంత ఏకపక్ష మెజార్టీ రాకపోతే జగన్ రెడ్డి ఇంత విచ్చలవిడిగా వ్యహరించే వారా? చాన్సే లేదు. బలమైన ప్రతిపక్షం ఉండి ఉంటే.. ఎంతో కొంత భయభక్తులతో పరిపాలన చేసే వారు. రాజకీయ ప్రత్యర్థుల్ని లేకుండా చేయాలనుకోవడం, తనను రాజకీయంగా వ్యతిరేకించేవారిపై పగ తీర్చుకోవడానికి అన్నట్లుగా వ్యవహరించడం దగ్గర్నుంచి అలవి మాలిన సంపాదన కోసం ప్రజల్ని నిట్టనిలువుగా దోపిడి చేయడం.. ప్రజా ఆస్తిని పిండేసుకోవడం వంటివి అన్నీ జగన్ రెడ్డి గెలిచి ఓడిపోయాడనడానికి ఉదాహరణలు. ప్రజలు అంత భారీ విజయాన్ని ఇవ్వకపోతే.. తన అహంకారం ఈ రేంజ్‌లో ఉంటుందని, తనను తాను చక్రవర్తిగా భావించుకుని పీడిస్తారని ప్రజలకు తెలిసే అవకాశం ఉండేది కాదు. ఆయన రాక్షస మనస్థత్వాన్ని ప్రజల ముందు పెట్టేలా వచ్చిన గెలుపు.. నిజంగా గెలుపా.. అసలైన ఓటమా? గెలుపు ద్వారా వచ్చిన ఓటమిని జగన్ రెడ్డి పరిపూర్ణం చేసుకోవడానికి ఇంకా ఎంతో కాలం లేదు. ప్రజలు గతంలో ఏకపక్షంగా గెలిపించి.. మళ్లీ కోలుకోలేనంత ఓటమి గిఫ్ట్‌గా ఇచ్చారు. రివర్స్ పాలన చేసిన జగన్ రెడ్డికి.. రివర్స్ ఫలితాలను ఇవ్వడం సబవే. ఓసారి పోగొట్టుకున్నవి.. మళ్లీ వెనక్కి తెచ్చుకోవడం అంత తేలిక కాదు. జగన్ రెడ్డి విషయంలో అసలు సాధ్యంకాదు. ఎందుకంటే ఆయన అంతకు మించి అన్నట్లుగా చేశారు. పవన్ కల్యాణ్ అన్నట్లుగా.. పాతాళంలోకి వెళ్లిపోయేలా ఓటమి ఉండబోతోంది. దీనికి 2019 ఎన్నికల గెలుపే కారణం. గెలుపుతో అన్నీ పోగొట్టుకున్న జగన్ రెడ్డి .. చివరి అంకంగా అధికారాన్నీ పోగొట్టుకోబోతున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే.. భస్మాసుర జీవితమన్నమాట. ఇప్పుడు అధికారం దూరమైనా కుటుంబం దగ్గర కొస్తుందన్న గ్యారెంటీ లేదు.




## స్నేహితుని వైద్యానికి రూ.45వేలు సాయం



(సత్యంన్యూస్, ఇచ్ఛాపురం)

తన తోటి స్నేహితుడికి కష్టం వచ్చిందని తెలుసుకున్న కవిటి ఎస్‌వీజేలో (2007-10) డిగ్రీ చదువుకున్న స్నేహితులు చేయి చేయి కలిపి రూ.45వేలు ఆర్థిక సాయం అందించారు. న్యూమోనియా వ్యాధితో బాధపడుతున్న పొల్లాయి మండల నాగభూషణంకు వైద్యం కోసం తన డిగ్రీ స్నేహితులు, సావాడ గణేష్‌రెడ్డి స్నేహితులు కలిపి ఈ సాయం అందించారు. కార్యక్రమంలో సావాడ గణేష్‌రెడ్డి, లండ నరేష్, మామిడి బాబూరావు, నర్తు ధర్మతేజ, మళ్లా పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## మహిషాసుమర్దనిగా దుర్గామహాలక్ష్మి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం అర్బన్)

బాకర్‌సాహెబ్‌పేటలోని శ్రీ దుర్గా మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారిని శుక్రవారం మహిషాసుర మర్దినిగా అలంకరించారు. మహిషాసుర మర్దినికి సహస్రనామాలతో సామూహిక కుంకుమార్చనలు, శ్రీదుర్గా సప్తశత పారాయణం, సామూహిక హోమం చేశారు. సుగంధ ద్రవ్యాలతో భక్తులు అమ్మవారికి అభిషేకాలు జరిపారు. కార్యక్రమంలో ఎస్‌వీడీ మురళీ, ఆలయ కమిటీ సభ్యులు మండల మన్మధరావు, సొంగలి గణేష్, బాణాల కృష్ణ, లావేటి శ్యామ్, సభ్యులు పద్మ, రవళి, కళ్యాణి, శ్రీలక్ష్మి, తెన్నేటి మంజు భార్గవి, లావేటి స్వప్న, అంధవరపు మేనక, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.






















## మంత్రి అచ్చెన్న విజయ దశమి శుభాకాంక్షలు

(సత్యంన్యూస్,శ్రీకాకుళం)

జిల్లా ప్రజానీకానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రటకన విడుదల చేశారు. కూటమి నేతృత్వంలో రైతులకు, శ్రామిక వర్గాలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. రానున్న రోజులలో నవ్యాంధ్ర ప్రగతికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రణాళికలు అమలు కానున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో సాగు,తాగు నీటి రంగాల అభివృద్ధికి పల్లె ప్రగతికి తీసుకుంటున్న చర్యలు అన్నీ రానున్న కాలంలో సత్ఫలితాలు ఇస్తాయని ఆకాంక్షించారు. రైతుకు పంట గిట్టుబాటు ధర కల్పించేందుకు, రైతు ఉత్పత్తులకు మార్కెటింగ్ వసతులు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

## దూర విద్యలో పీజీ కోర్సులు

(సత్యంన్యూస్,టెక్కలి)

ప్రణవి డిగ్రీ కళాశాల దూరవిద్యా కేంద్రం ద్వారా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగంలో 2024-25 విద్యా సంవత్సరంలో పీజీ విభాగంలో సైన్స్ కోర్సులకు యుజీసీ, డబ్ అనుమతులు మంజూరు లభించిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పేడాడ పరమేశ్వర రావు తెలిపారు. శుక్రవారం టెక్కలి సమీపంలోని ఇజ్జువరం కళాశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే పీజీ, యూజీ విభాగాల్లో ఆర్ట్స్ గ్రూపుల్లో అడ్మిషన్లు జరుగుతున్నాయని, పీజీ సైన్స్ గ్రూపులైన ఎంఎస్సీ గణితం, కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, బోటనీ, కంప్యూటర్ సైన్స్, ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ సైన్స్, సైకాలజీ, స్టాటిస్టిక్స్, మైక్రోబయాలజీ కోర్సులకు ఈవిద్యా సంవత్సరం నుంచి యూజీసీ, డెబ్ అనుమతులు లభించాయని వివరించారు. కామర్స్ యూజీ, పీజీ, ఎంహెచ్ఆర్ఎం కోర్సుల్లో కూడా ప్రవేశాలు జరుగుతున్నాయన్నారు. అన్ని కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 30తో గడువు ముగియనుందన్నారు. కోర్సు ఫీజు తదితర పూర్తి వివరాలకు విద్యార్థులు 6300674471, 9908297992, 7337256124 ఫోన్ నెంబర్లకు సంప్రదించాలని కోరారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూరవిద్య విభాగంలో సైన్స్ కోర్సుల సాధనకు కృషిచేసిన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గంగాధరరావు, రెక్టార్ ప్రొఫెసర్ కె.రత్నశీల, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. సింహాచలం, దూర విద్యా విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ వి. వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డి.రామచంద్రన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో కళాశాల డైరెక్టర్ పేడాడ చంద్రశేఖర్ ఆజాద్, ప్రిన్సిపల్ కె.రుక్మాంగధరరావు పాల్గొన్నారు



## మంత్రిని సత్కరించిన ఎంప్యానల్డ్ అసోసియేషన్



(సత్యంన్యూస్,శ్రీకాకుళం)

రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం ఛాంబర్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధిని ఏపీ ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్ అసోసియేషన్ (రి.నెం.312/2024) రాష్ట్ర ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. జర్నలిస్టులకు, చిన్న పత్రికలకు సహకార అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్డ్ న్యూస్ పేపర్స్‌తో పాటు ఇంకా ఎంప్యానల్ మెంట్ కాని చిన్న దినపత్రికలు, పిరియాడికల్స్ సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి అన్ని విధాల సహకారం అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాలే కాకుండా విలేకర్లకు ఇంకా ఏ విధంగా మేలు చేయాలనే విషయాలపై ప్రతిపాదనలు పంపాలని ఇటీవల సమాచార, పౌర సంబంధాల శాఖ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. అనంతరం అసోసియేషన్ ప్రతినిధులు సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ హిమాంసు శుక్లాను సెక్రెటరేట్‌లో కలిసి ఎంప్యానల్డ్ స్మాల్ దిన పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకారం అందిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఎంప్యానల్ మెంట్ లేని స్మాల్ దిన పత్రికలకు ఎంప్యానల్‌మెంట్ సదుపాయం కల్పించాలని, తెలంగాణలో మాదిరిగా వార,పక్ష,మాస పత్రికలకు ప్రకటనలు విడుదల చేసి సహకరించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ పరిశీలించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మంత్రి పార్థసారధిని, డైరెక్టర్ హిమాంస శుక్లా ను కలిసిన అసోసియేషన్ ప్రతినిధి బృందంలో ఉపాధ్యక్షులు వల్లూరు ప్రసాద్ కుమార్, నందిగం కోటేశ్వరరావు, కార్యదర్శి టి.మారుతి చౌదరి తదితరులు ఉన్నారు.

## వైకాపా దుష్ప్రచారాలను నమ్మవద్దు

- నగరపాలక సంస్థ ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం
- నియోజకవర్గంలో రూ.32 కోట్లతో అభివృద్ధి పనులు
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గొండు శంకర్

(సత్యంన్యూస్,శ్రీకాకుళం)

వైకాపా జిల్లా అధ్యక్షుల ప్రమాణ స్వీకారోత్సవసభలో ఆ పార్టీ నాయకులు చెప్పే కల్లబొల్లి కబుర్లు, దుష్ప్రచారాలను నమ్మవద్దని ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రజలను కోరారు. నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 14 నుంచి వారం రోజుల పాటు పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్‌డీఏ ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబునాయుడు పాలనపై విమర్శించే నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదన్నారు. జిల్లాకు ఎయిర్ పోర్టు రావడం కల అని, మూలపేట పోర్టు పనులు ప్రారంభం కాలేదని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు అసత్య ప్రచారాలు చేయడం తగదన్నారు. వైకాపా నాయకులకు సీఎం చంద్రబాబును విమర్శించే అర్హత లేదన్నారు. మూలపేట పోర్టు విషయంలో రివర్స్ టెండర్‌కు వెళ్లకుండా పాత కాంట్రాక్టర్‌నే కొనసాగిస్తూ 5వేల ఎకరాల్లో పోర్టును నిర్మించేందుకు స్థల సేకరణ చేస్తున్నామని వివరించారు. పోర్టు అనుబంధ సంస్థల ఏర్పాటుకు, ఇక్కడ పారిశ్రామిక వాడను నిర్మించేందుకు కూడా తాము సిద్ధం ఉన్నామని చెప్పారు. మూలపోర్టుకు అనుబంధంగా జిల్లాకు ఒక మినీ ఎయిర్‌పోర్టును ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రతిపాధనలు సిద్ధం చేశారని తెలిపారు. జగనన్న కాలనీల్లో ఇళ్లకు బిల్లులు మంజూరు చేసేందుకు మన ఇళ్లు- మన



గౌరవం పేరిట కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. శ్రీకాకుళం నియోజకవర్గానికి రూ. 32 కోట్లతో పనులు మంజూరయ్యాయని, రూ.15 కోట్లతో డ్రైన్లు, మరో 17 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరుగుతాయని వివరించారు. ఆమదాలవలస రోడ్డు నిర్మాణంలో అప్పటి మంత్రి, స్పీకర్ అలసత్వం కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. రాగోలు రోడ్డు విస్తరణకు సంబంధించి గ్రామస్తులతో మాట్లాడి వారిని ఒప్పించానని చెప్పారు. రాష్ట్ర మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలతో చర్చించి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. నగరపాలక సంస్థ ఎన్నికలకు సంబంధించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థకు ఎన్నికలను నిర్వహించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం రతన్‌టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## అన్నదానం మహాదానం

(సత్యంన్యూస్, ఎచ్చెర్ల)

అన్నదానం మహాదానంతో సమానమని ఎస్ఎస్ఆర్ చారిట బుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. దేవీ నవరాత్రుల మహోత్సవంలో సందర్భంగా కుశాలపురంలో శుక్రవారం సూర శ్రీనివాసరావు, సరితారాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సకల ప్రాణకోటికి ఆకలి తీర్చే అన్నదానం చేయడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. సుమారు మూడు వేల మందికి పైగా భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు. ప్రతీ ఏడాది కుశాలపురం గ్రామంలో దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించి తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అందులో భాగంగా ఈ నెల 3వ తేదీ నుంచి అమ్మవారి అఖండ దీపార్చన, కుంకుమపూజలు, సరస్వతి పూజ నిర్వహించడం జరిగిందన్నారు. 12న విజయదశమి సందర్భంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి విశేష హెూమం నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ నెల 13న ఆదివారం ఏకాదశి కుంకుమ పూజ ఉద్వాసన, దేవి ఊరేగింపు, ముగింపు నిమజ్జన కార్యక్రమాలు సాయంత్రం నాలుగు గంటల నుంచి ఉంటుందన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు కుమార్తెలు జ్యోతిప్రియ, జస్మిత పాల్గొన్నారు.



## అట్టహాసంగా కృష్ణదాస్ పదవీ ప్రమాణం

(సత్యంన్యూస్,నరసన్నపేట)

స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో గురువారం జిల్లా వైకాపా అధ్యక్షులుగా ధర్మాన కృష్ణదాస్ పదవి ప్రమాణ స్వీకార మహోత్సవం ఘనంగా జరిగింది. పార్లమెంటరీ పరిశీలకులుగా మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పదవి ప్రమాణ స్వీకారం చేశారు. వీరు ఇరువురితో మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమానికి జిల్లాపరిషత్ చైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పార్టీ సమన్వయకర్తలు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, పేరాడ తిలక్, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, జిల్లా నలుమూలల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.












'సత్యం'లో ప్రకటనలకు సంప్రదించండి 8019 221 221






రోయ్ లే-అవుట్‌లో
40x40 కమర్షియల్ గొడౌన్ గ్రౌండ్ ఫ్లోర్
40x40 ఫస్ట్ ఫ్లోర్
అద్దెకు ఇవ్వబడును
కాంటాక్ట్ నెంబర్లు 9441937973 9440343432

ICL COURIER
INTERNATIONAL COURIER & CARGO
విదేశాలకు అతి తక్కువ ధరలో వేగవంతమైన సర్వీసు
పచ్చళ్లు » బట్టలు » పిండివంటలు » బుక్స్ » స్వీట్స్ మెడిసిన్స్ మొదలగునవి పంపించబడును.
- Free Door Step Pickup - World wide Services
- Low Cost & Fastest Delivery - Easy Online Tracking
- Safe & Secure Delivery - Free Box Packing
దూదివారి కోవెల ప్రక్కన, చిన్నబజార్ రోడ్, శ్రీకాకుళం.
9989172822, 9505944472, 9248199493

NOW OPEN
10% DISCOUNT
The Eastern Marine Drive-In
(A/C) FAMILY RESTAURANT
EAT. PLAY. ENJOY.
INDIAN | CHINESE | BIRYANI | TANDOORI
EASTERN MARINE DRIVE-IN
NH16 Service Road, Kushalipuram, Srikakulam
zomato

# నలుగురు నిందితులు అరెస్టు

- చోరీ బంగారం రికవరీ
- జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి



(సత్యంన్యూస్, శ్రీకాకుళం)

కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాబరీ, చైన్‌స్నాచింగ్, సోంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చైన్‌స్నాచింగ్ కేసులకు సంబంధించి నలుగురు నిందితులను అదుపులోకి తీసకున్నట్టు ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి స్పష్టంచేశారు. ఈమేరకు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాశీబుగ్గ పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి రెండు కేసుల్లో సుమారు 11 తులాల బంగారు ఆభరణాలను రికవరీ చేసినట్టు తెలిపారు. సోంపేట పోలీస్‌స్టేషన్‌కు సంబంధించి కేసులో నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు ఒడిశాలోని బరంపూర్ మణప్పురం ఫైనాన్స్ లిమిటెడ్‌లో తాకట్టులో ఉన్న కేసు సొత్తు రికవరీ నిమిత్తం వారికి నోటీసులు ఇచ్చినట్లు తెలిపారు. నిందితులు సింగిల్‌గా ఉన్న ఇళ్లను టార్గెట్ చేస్తూ దోపిడీ చేస్తున్నారని తెలిపారు. గత నెల 16న శివాజీనగర్‌లో బసవరాజు గోపాల్ ముందుగా రెక్కీ నిర్వహించి కిరణ్‌కుమార్ ఒంటరిగా ఇంట్లో ఉన్న ఒక మహిళను రూమ్ అద్దెకు కావాలని, ఆ తర్వాత తాగడానికి నీరు కావాలని అడిగి మాస్క్ వేసుకొని ఇంట్లోకి వెళ్లి బెదిరించి రెండున్నర తులాలు బంగారు పుస్తెలతాడు, తులం లాకెట్‌తో ఉన్న చైన్‌ను మెడలో నుంచి తీసి, కొంత దూరంలో ఉన్న బందూరు ఉమామహేశ్వరావు, బసవ రాజగోపాల్‌లతో కలిసి మోటార్ సైకిల్‌పై పారిపోయారని, దొంగిలించిన బంగారు ఆభరణాలను ఆ తర్వాత రోజు మర్రివలస సంధ్య ఈనే మహిళతో కలిసి విశాఖ ఎంవీపీ కాలనీలోని ముత్తూట్ ఫైనాన్స్‌లో తాకట్టు పెట్టి రూ.2.10 లక్షలు తీసుకున్నారని, ఇందులో రూ.10వేలు సంధ్య తన వద్ద ఉంచుకొని మిగతా రూ.2లక్షలను ఉమామహేశ్వరరావుకు ఇచ్చినట్టు ఎస్పీ తెలిపారు. ఈ నెల 5న పలాసలోని కొత్తవీధిలో రెక్కీ చేసి ఒంటరిగా ఇంట్లో ఉన్న మహిళను, తిరుమల అనే పేరు గల వ్యక్తి ఉన్నారా అని అడిగి, తలుపు తీసిన వెంటనే ఆమెపై దాడి చేసి, కత్తితో బెదిరించారు. ఇంట్లో ఉన్న ఇద్దరు మహిళల్లో ఒకరు కుర్చీతో దాడిచేశారు. ఇంతలో పక్కనే ఉన్న మహిళ మెడలో ఉన్న 2 పేటల 5 తులాల పుస్తెలతాడు, 4 తులాల నల్లపూసలు, తులము చైన్‌ను తెంపుకుని పోయారు. అక్కడ మోటార్ సైకిల్‌తో సిద్ధంగా ఉన్న మరో నిందితుడితో కలిసి ముగ్గురు పారిపోయారు. దొంగిలించిన బంగారం విశాఖపట్నం తీసుకువెళ్లి అక్కడ వీరికి సహకరిస్తున్న మహిళకు అప్పగించడానికి వెళ్తుండగా గురువారం కాశీబుగ్గ పోలీసులకు ముగ్గురూ చిక్కారు. సోంపేటలో మహదేవపురంలో గత నెల 25న ఒంటరిగా ఇంట్లో ఉన్న మహిళకు నీరు కావాలని అడిగి, ముఖానికి మాస్క్ వేసుకొని, ఆమెతో పాటు ఇంట్లోకి ప్రవేశించి, బెదిరించి ఆమె మెడలోని మూడు తులాల పుస్తెలతాడు, నల్లపూసలు తెంపి తర్వాత పారిపోయారు. ఈ బంగారాన్ని అదే రోజు బరంపురంలోని మణప్పురంలో రూ.1.24 లక్షలకు తనఖా పెట్టి ఆ డబ్బులను పంచుకున్నారని తెలిపారు. క్రైం అడిషనల్ ఎస్పీ శీనివాసరావు ఆధ్వర్యంలో ఈ కేసులను ఛేదించి నిందితులను పట్టుకోవడం, సొత్తు రికవరీలో క్రియాశీలకంగా వ్యవహరించిన కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ సీఐ డి.మోహనరావు, సోంపేట సర్కిల్ సీఐ బి.మంగరాజు, సబ్ ఇన్‌స్పెక్టర్ బి.హైమావతి, హెడ్ కానిస్టేబుల్ గవరయ్య, పోలీస్ షణ్ముఖరావు, కూర్మారావు, ప్రసాద్, ఉషాకిరణ్, ప్రదీప్, కిరణ్‌కుమార్, కామేష్, ఈశ్వరరావులను ఎస్పీ అభినందించారు.

SriAaKaSa
YOUR TRUSTED PARTNER IN THE DISTANCE EDUCATION SECTOR
Join our Earn while Learn program and get a job within 40 days after joining.
LAST DATE: AUGUST-28
91330 06999 Courses 92466 36411
10th, Intermediate
BA (all groups), B.Com, BLISc, B.SC (all groups),
BBA, BCA (with Market Trending specialisations)
MA (all subjects), M.Com, MBA, MCA,
M.SC (All Subjects), MLISc, M.Tech
Computer Applications, Cyber Security, Digital Marketing, Hospital Management, Tourism Management

ఎం.ఇర్షాద్
USHA
ఆథరైజ్డ్ డీలర్స్
షాప్: 08942-229343
సెల్: 95731 43409
ఎ.కె. ఎంటర్‌ప్రైజెస్
ఉషా సెవింగ్ మిషన్స్, ఆఫీస్ ఫర్నిచర్..
అన్ని రకాల సెవింగ్ మిషన్లు, ఫ్యాషన్ మేకర్స్, ఎంబ్రాయిడరీ మిషన్లు, స్పేర్స్ హోల్‌సేల్
రాజా కాంప్లెక్స్, కరెంట్ ఆఫీసు ఎదురుగా, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం - 532 001

SAI OPTICIANS
సరస్వతి మహల్ ఎదురుగా, శ్రీకాకుళం
ప్రొప్రయిటర్: బి.రమణమూర్తి
సెల్: 94407 59739
బ్రాంచ్ ఆఫీస్: గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజ్ రోడ్డు, శ్రీకాకుళం, సెల్: 94407 59739

MNM
బెంగుళూర్ అయ్యంగార్
బేకరి
BSNL ఆఫీస్ ప్రక్కన, జి.టి. రోడ్డు, శ్రీకాకుళం
సెల్: 76759 18522

మెట్రో సోఫా వర్క్స్
అన్ని రకముల సోఫాలు, ఫర్నిచర్ మేనుఫేక్చర్స్ (హోల్‌సేల్ & రిటైల్)
షాపు నెంబరు 1, కొన్నవీధి, వన్‌వే ట్రాఫిక్ రోడ్డు, మాధవ మోటార్స్ దరి, శ్రీకాకుళం
సెల్: 83094 81129

SSJ
శ్రీ స్వర్ణ జ్యూయలరీ
ప్రొ: వాల్మ కిరణ్‌కుమార్
99636 89666, 90009 07133
జి.టి. రోడ్డు, శ్రీకాకుళం

జై శ్రీమన్నారాయణ
శ్రీ క్రిష్ణ ఆన్‌లైన్ సర్వీసెస్
మా వద్ద అన్ని రకముల జాబ్ అప్లికేషన్స్ ఆన్‌లైన్ చేయబడును.
సెల్: 93938 41308
రైల్వే రిజర్వేషన్లు, బస్ రిజర్వేషన్ సదుపాయం కలదు.

Siva Srinivasa
Sofa Emporium
Lade Chandra Sekhar Rao
Ph. No: 94401 21710
63053 35395, sekharlifestyle99@gmail.com
NEAR SURYA MAHAL THEATRE WOMEN'S COLLEGE ROAD, SRIKAKULAM - 532 001




కథ: జానీ (సుధీర్ బాబు) చిన్నతనంలోనే తల్లిని పోగొట్టుకుంటాడు. తండ్రి అతణ్ని తన వెంట ఉంచుకోలేని స్థితిలో కొన్ని రోజుల పాటు అనాథాశ్రమంలో వదులుతాడు. అదే సమయంలో శ్రీనివాస్ (షాయాజి షిండే) జానీని దత్తత తీసుకుంటాడు. కానీ తన వ్యాపారంలో నష్టం రావడం.. భార్యను కోల్పోవడంతో దత్తత తెచ్చుకున్న కొడుకు అరిష్టం అని భావించి అతడి పట్ల అయిష్టత పెంచుకుంటాడు. కానీ తనను పెంచిన తండ్రి మీద అమితమైన ప్రేమ ఉన్న జానీ.. ఆయన ఎన్ని మాటలు అన్నా.. ఎన్ని తప్పులు చేసినా భరిస్తూ వస్తాడు. కానీ శ్రీనివాస్ ఓ పెద్ద సమస్యలో చిక్కుకోవడంతో ఆయన్ని కాపాడేందుకు కోటి రూపాయలు అవసరం అవుతాయి. ఆ డబ్బుల కోసం జానీ విశ్వ ప్రయత్నాలు చేస్తున్న సమయంలో ఓ వ్యక్తి నుంచి డబ్బులు కొట్టేయాలని అనుకుంటాడు. ఇంతకీ ఆ వ్యక్తి ఎవరు.. తనతో జానీకి ఉన్నసంబంధం ఏంటి.. తన దగ్గర అంత డబ్బెందుకు ఉంది.. జానీ అనుకున్న ప్రకారం ఆ డబ్బులు కొట్టేశాడా.. చివరికి ఏం జరిగింది.. ఈ ప్రశ్నలన్నింటికీ తెరమీదే సమాధానం తెలుసుకోవాలి.

**నటీనటులు:** నటుడిగా కెరీర్ ఆరంభంలో ఎన్నో విమర్శలు ఎదుర్కొన్న సుధీర్ బాబు 'కృష్ణమ్మ కలిపింది ఇద్దరినీ' నుంచి భిన్నమైన ప్రయాణం చేస్తున్నాడు. ఆ సినిమాతో ఎమోషన్లను పండించడంలో నేర్పు సాధించిన అతను.. సినిమా సినిమాకూ మెరుగవుతున్నాడు. 'సమ్మోహనం'తో పెర్ఫామెన్స్ పరంగా కెరీర్లో పీక్స్ అందుకున్న అతను.. మరోసారి ఆ స్థాయి స్టాండౌట్ పెర్ఫామెన్స్ ఇచ్చాడు. జానీ పాత్రలో అతను ప్రేక్షకులకు చాలా నచ్చేస్తాడు. చాన్నాళ్లు గుర్తుంటాడు. తప్పక తప్పు చేస్తున్నపుడు.. సంఘర్షణకు గురయ్యే సన్నివేశాల్లో తన నటన ప్రేక్షకులను కదిలించేస్తుంది. తన తర్వాత ఎక్కువ ఆకట్టుకునేది సాయి చందే. సెకండ్ ఇన్నింగ్స్ లో ఆయన పాత్రలు చూస్తుంటే ఇంత మంచి నటుడిని తెలుగు తెర చాలా ఏళ్ల పాటు వాడుకోకుండా పక్కన పెట్టేసిందే అనిపిస్తుంది. ఆయన ఆహార్యం.. నటన ఈ తరహా జీవితంలో ఏదో కోల్పోయి వేదన అనుభవిస్తున్న పాత్రలకు బాగా సూటవుతున్నాయి. సాయిచంద్ నటిస్తున్న ఫీలింగే కలగదు. చాలా సహజంగా భావోద్వేగాలను పండించాడు. నమ్మిన వాడే తనను మోసం చేసినపుడు సాయిచంద్ నటన ప్రేక్షకులతో కన్నీళ్లు పెట్టించేస్తుంది. ఆ సీన్ 'వేదం'లో ఓ సన్నివేశాన్ని గుర్తుకు తెస్తుంది. ముందుగా విలన్.. ఆపై కామెడీ రోల్స్ చేస్తూ వచ్చిన షాయాజీ షిండే ఎమోషనల్ టచ్ ఉన్న సీరియస్ పాత్రలో కొంచెం కొత్తగా కనిపిస్తాడు. ఆయన నటన కూడా ఆకట్టుకుంటుంది. హీరో స్నేహితుడి పాత్రలో విష్ణు ఓయ్ ఓకే. శశాంక్.. రాజు సుందరం.. దేవిశ్రీ ప్రసాద్.. వారి వారి పాత్రల్లో బాగానే చేశారు.

# సూపర్ ఎమోషన్స్!

**సాంకేతిక వర్గం:** జై క్రిష్ సినిమా కథకు.. నడతకు తగ్గట్లు టచింగ్ అనిపించే పాటలు.. బ్యాగ్రౌండ్ స్కోర్ ఇచ్చాడు. హీరో హీరోయిన్ల మధ్య వచ్చే పాట మామూలుగా అనిపించినా.. మిగతావి కథకు తగ్గట్లుగా హృద్యంగా సాగుతాయి. నేపథ్య సంగీతం కూడా మంచి ఫీల్ తో సాగుతుంది. సన్నివేశాల్లోని గాఢతను ఇంకా పెంచేలా స్కోర్ ఇచ్చాడు జై క్రిష్. సమీర్ కళ్యాణ్ ఛాయాగ్రహణం కూడా బాగుంది. విజువల్స్ ప్లెజెంట్ ఫీలింగ్ ఇస్తాయి. నిర్మాణ విలువలు ఓకే. ఇలాంటి కథకు సపోర్ట్ చేయడం అభినందనీయం. ఇక రైటర్ కమ్ డైరెక్టర్ అభిలాష్ కంకర తన తొలి ఫీచర్ ఫిలింతో బలమైన ముద్ర వేశాడు. 'లూజర్' తరహాలోనే అతను సినిమా కోసం కూడా ఎమోషనల్ టచ్ ఉన్న కథనే ఎంచుకున్నాడు. కానీ ఎక్కడా సెంటిమెంట్ ఓవర్ డోస్ కాకుండానే ప్రేక్షకులను చాలా చోట్ల కదిలించగలిగాడు. పాత్రలు.. వాటి మధ్య సంఘర్షణను.. కథలోని మలుపులను బాగా రాసుకుని.. తెర మీద సరిగ్గా భావోద్వేగాలు పండేలా చూసుకున్నాడు. రచయితగానే కాక దర్శకుడిగానూ అతడికి మంచి మార్కులు పడతాయి.

## కథనం-విశ్లేషణ:

ప్రేమకథలు అనగానే అబ్బాయి-అమ్మాయి మధ్య కథలే అనుకుంటాం. కానీ వెండితెర మీద దశాబ్దాల నుంచి ఆ కథలు చూపిస్తూనే ఉన్నారు. మనం చూస్తూనే ఉన్నాం. ఆ కథలను చెప్పే వాళ్లకు అందులో కొత్తదనం చూపించడం కష్టమైపోతోంది. చూస్తున్నప్రేక్షకులకూ మొహం మొత్తేస్తోంది. అందుకేనేమో ఇప్పుడు 'ప్రేమకథలు' కొత్త పుంతలు తొక్కుతున్నాయి. పిల్లల మీద తల్లిదండ్రుల ప్రేమను.. అలాగే తల్లిదండ్రుల మీద పిల్లల ప్రేమలనూ చూపించి ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. గత ఏడాది తెలుగు దర్శకుడే అయిన సందీప్‌రెడ్డి వంగ హిందీలో 'యానిమల్' అంటూ ఓ తండ్రి మీద కొడుక్కి ఉన్న ప్రేమను హింసాకత్మక కోణంలో చూపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇప్పుడు అభిలాష్ కంకర అనే యువ దర్శకుడు తెలుగులోనే 'మా నాన్న సూపర్ హీరో' రూపంలో ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే హృద్యమైన ప్రేమకథను ఆవిష్కరించాడు. బుల్లితెరపై 'లూజర్' అనే వెబ్‌సిరీస్‌తో ప్రేక్షకుల భావోద్వేగాలను తట్టి లేపిన అభిలాష్.. పెద్ద తెర మీద ఇంకా బాగా ఎమోషన్లను పండించి తొలి ఫీచర్ ఫిలింతోనే దర్శకుడిగా తనదైన ముద్ర వేశాడు.

ఒకబ్బాయి-ఇద్దరమ్మాయిలు లేదా ఒకమ్మాయి-ఇద్దరబ్బాయిల మధ్య ముక్కోణపు ప్రేమకథలు చూస్తుంటాం కానీ.. 'మా నాన్న సూపర్ హీరో' ఇద్దరు తండ్రులు-ఓ కొడుకు మధ్య సాగే చిత్రమైన ముక్కోణపు ప్రేమకథ. చిన్నతనంలో అనుకోకుండా కొడుకును దూరం చేసుకుని మళ్లీ ఆ కొడుకును కలవాలని తహతహలాడే ఓ తండ్రి.. అనాథాశ్రమం నుంచి ఆ కుర్రాడిని తెచ్చుకుని ప్రేమగా పెంచి ఒక దశలో తనపై మనసు విరిగిపోయిన మరో తండ్రి.. పెంచిన తండ్రి తనను అసహ్యించుకున్నప్పటికీ తన మీద ప్రేమను చూపిస్తూ తన కన్నతండ్రి మీద అభిమానాన్ని కోల్పోయిన కొడుకు.. ఈ ముగ్గురి మధ్య నడిచే కథ ఇది. ఈ ముగ్గురిలో ఎవ్వరూ ఒకరి ప్రేమను ఒకరు పొందలేని స్థితిలో ఉంటారు. ఈ సంఘర్షణే 'మా నాన్న సూపర్ హీరో' కథను డ్రైవ్ చేస్తుంది. భావోద్వేగాలు పండడంలో కీలక పాత్ర పోషిస్తుంది. నెగెటివ్ షేడ్స్ ఉంటేనే హీరోల పాత్రలు బాగా ప్రేక్షకులకు బాగా రుచిస్తున్న ఈ రోజుల్లో రాముడు మంచి బాలుడు తరహాలో హీరో పాత్రను తీర్చిదిద్ది.. దాంతో ప్రేక్షకులను బాగా కనెక్ట్ చేయగలిగాడు దర్శకుడు అభిలాష్. 'లూజర్' తరహాలోనే తూకం తప్పకుండా.. మెలోడ్రామా ఎక్కువ కాకుండా భావోద్వేగాలు పండించగల నైపుణ్యాన్ని 'మా నాన్న సూపర్ హీరో'లోనూ చూపిస్తూ ప్రేక్షకులను ఎంగేజ్ చేయగలిగాడతను.

తనను పెంచిన తండ్రి తనను అసహ్యించుకుంటున్నా.. ఎన్ని తప్పులు చేస్తున్నా.. అన్నింటినీ భరిస్తూ.. తాను ఎన్నో అవస్థలు పడి తండ్రి సమస్యలు తీర్చే కొడుకు పాత్రతో ప్రేక్షకులు త్వరగా కనెక్ట్ అవుతారు. ఆ పాత్రలోని సిన్సియారిటీ త్వరగానే ప్రేక్షకులకు అర్థమవుతుంది. సుధీర్ బాబు పాత్రకు తగ్గట్లు నటిస్తూ ప్రేక్షకులు ఆ పాత్ర మీద ప్రేమ పెంచుకునేలా చేస్తాడు. ఇష్టపడి దత్తత తెచ్చుకున్న తండ్రి.. ఆ తర్వాత కొడుకుని అంతగా అసహ్యంచుకోవడానికి చూపించిన కారణం కూడా బలంగానే కనిపిస్తుంది. పెంచిన తండ్రి కొడుకుల మధ్య ఈ సంఘర్షణ కథను ముందుకు నడిపిస్తుండగా.. అసలు తండ్రి లైన్లోకి వస్తాడు. ఆ తండ్రికి కొడుకెవరో.. కొడుక్కి ఆ తండ్రి ఎవరో తెలియకుండా వీళ్లిద్దరూ కలవడం.. జర్నీ చేయడం నేపథ్యంలో తర్వాతి కథ నడుస్తుంది. పెంచిన తండ్రిని కాపాడ్డానికి కన్న తండ్రి (అతనెవరో తెలియకుండానే)ని మోసం చేయడానికి సిద్ధ పడి.. ఆ వ్యక్తితో ప్రయాణం సాగించే క్రమంలో డ్రామా బాగా పండింది. కథ ఒక దశ వరకు ఆసక్తికరంగా నడిచాక.. మధ్యలో దర్శకుడు కొంచెం పక్కదారి పట్టించిన ఫీలింగ్ కలుగుతుంది. రాజు సుందరం పాత్ర ప్రవేశం.. ఆ తర్వాత వచ్చే పాట స్పీడ్ బ్రేకర్లలా మారాయి. ఇక్కడ కొంచెం డీవియేట్ అయినట్లు కనిపించే కథనం.. మళ్లీ కథ కేరళకు షిఫ్ట్ అయ్యాక గాడిన పడుతుంది. ప్రి క్లైమాక్స్ నుంచి చాలా ఎమోషనల్‌గా నడిచే 'మా నాన్న సూపర్ హీరో' ప్రేక్షకులను భావోద్వేగాల్లో తడిసి ముద్దయ్యేలా చేస్తుంది. పతాక సన్నివేశాలు కూడా గొప్పగా అనిపిస్తాయి. సన్నివేశాలతో పాటు.. డైలాగులు కూడా చాలా హృద్యంగా సాగడం..సుధీర్ బాబు-సాయిచంద్ ఒకరితో ఒకరు పోటీ పడి నటించడంతో 'మా నాన్న సూపర్ హీరో' చివర్లో ప్రేక్షకులను కదిలించేస్తుంది. సంతోషకరమైన ముగింపుతోనే ప్రేక్షకులను కన్నీళ్లు పెట్టిస్తుంది. చివరి అరగంటలో దర్శకుడు ఎమోషన్లను డీల్ చేసిన విధానానికి ప్రేక్షకులు ఫిదా అయిపోతారు. కళ్లలో తడితో.. గుండె నిండిన ఫీలింగ్‌తో థియేటర్ నుంచి బయటికి వస్తారు. ఈ మధ్య కాలంలో వచ్చిన బెస్ట్ ఎమోషనల్ మూవీస్ లో 'మా నాన్న సూపర్ హీరో' ఒకటి అనడంలో సందేహం లేదు. కొంచెం స్లో నరేషన్.. మధ్యలో ఓ పావు గంట బోరింగ్ అన్నది పక్కన పెడితే.. 'మా నాన్న సూపర్ హీరో'లో ఎంచదగ్గ లోపాలు లేవు. ఎమోషనల్ చట్ ఉన్న స్లైస్ ఆఫ్ లైఫ్ డ్రామాలను ఇష్టపడే వారికి ఈ చిత్రం బాగా నచ్చుతుంది.

- తుపాకి.కామ్ సౌజన్యంతో...










| S.No. | VEH. NAME | VERIENT | VEHMODEL | FUEL | COLOUR |
|---|---|---|---|---|---|
| 1 | ERTIGA | VDI SMART HYBRID | 2018 | DIESEL | GRANITE GREY |
| 2 | GRAND I10 | SPORTZ 1.2 | 2019 | PETROL | FIERY RED |
| 3 | BREZZA | ZDI+ | 2019 | DIESEL | PRME BLAZING RED & MIDNIGHT BLACK |
| 4 | JAZZ | 1.2VX I-VTEC | 2019 | PETROL | GOLDEN BROWN |
| 5 | BALENO | ZETA | 2022 | PETROL | PREM GRANDEUR GREY |
| 6 | SWIFT | VXI | 2018 | PETROL | SILKY SILVER |
| 7 | EECO | 5 STR AC | 2021 | PETROL | GLISTENING GREY |
| 8 | M SWIFT | VDI | 2018 | DIESEL | P A WHITE |
| 9 | I20 | SPOTZ 1.2 | 2021 | PETROL | STARRY NIGHT |
| 10 | SWIFT | ZXI | 2022 | PETROL | FIRE RED |
| 11 | VENUE | 1.4 CRDI MT SX | 2019 | DIESEL | DENIM BLUE |
| 12 | CRETA | 1.6 CRDI | 2015 | DIESEL | WHITE |
| 13 | GRAND I10 NIOS | 1.2MT KAPPA SPORTZ | 2022 | PETROL | BLUE + BLACK |
| 14 | DUSTER | RXL DCI | 2014 | DIESEL | SILVER |
| 15 | XUV500 | FWD W10 | 2018 | DIESEL | NEW PERAL WHITE |
| 16 | SWIFT | VDI | 2010 | DIESEL | PMA WHITE |
| 17 | THAR | 4*4 | 2022 | DIESEL | BLACK |

* T & C Apply

Printed by N.V.S. prasad, at Srikakulam and published by SATYAM PRINTERS, plot No. 8, Santamma colony, Srikakulam- 532001, Andhrapradesh on behalf of SANCHALANA SAYANKALA PATRIKA SATYAM, Srikakulam. Editor N.V.S. Prasad, Srikakulam, Andhra Pradesh. APTEL No. 2005/17967. Postal Reg. No. D/RNP/SKL-12/12-15.